ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
ఎడిటర్: నాగేంద్ర సంపుటి : 01 । సంచిక : 255 । హైదరాబాద్ 19-12 - 2024 పేజీలు : 4 । వెల రూ.6/-




## జగన్ ప్రభుత్వం రూ.4000 కోట్లు దుర్వినియోగం చేసింది

జల్ జీవన్ మిషన్‌లో : డిప్యూటీ సీఎం పవన్

విజయవాడ:గత వైసీపీ ప్రభుత్వంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. జల్ జీవన్ మిషన్లో గత ప్రభుత్వం ?4 వేల కోట్లు దుర్వినియోగం చేసిందని విమర్శించారు. గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో విజయవాడలో బుధవారం జల్ జీవన్ మిషన్ అమలుపై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ నిర్వహించారు.



## అంబేద్కర్‌ను అవమానించని పార్టీ నుంచి వచ్చా.. నా పూర్తి ప్రసంగాన్ని చూడండి!: అమిత్ షా

కలలో కూడా అంబేద్కర్ ఆలోచనలను అవమానించలేని పార్టీ నుంచి వచ్చానన్న అమిత్ షా
కాంగ్రెస్ పార్టీయే అంబేద్కర్‌కు వ్యతిరేకమన్న అమిత్ షా
రాజ్యసభ రికార్డుల్లో నా ప్రసంగం ఉందన్న అమిత్ షా

కలలో కూడా అంబేద్కర్ ఆలోచనలను అవమానించలేని పార్టీ, సిద్ధాంతం నుంచి తాను వచ్చానని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. రాజ్యసభలో తాను చేసిన పూర్తి ప్రసంగాన్ని మీడియా కూడా ప్రజలకు చూపించాలన్నారు.



పార్టీకి ద్రోహం చేసే పనిచేయను..

## ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల

విజయవాడ : పార్టీకి ద్రోహం చేసే పని తానెప్పుడూ చేయనని, పార్టీకి తానెప్పుడూ విధేయుడిగానే పని చేస్తానని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు చెప్పారు. మాజీ మంత్రి జోగి రమేష్‌తో తనకు ఎటువంటి సంబంధాలు లేవని, విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఘటన యాధృచ్ఛికంగా జరిగిందని చెప్పారు. గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ ఆహ్వాన కమిటీ వాళ్ల ఆహ్వానం మేరకే తాను ఆ కార్యక్రమానికి వెళ్లానని, జోగి రమేష్ వస్తున్నారన్న సమాచారం తనకు ఏమాత్రం తెలియదన్నారు. తాను అక్కడకు వెళ్లిన తర్వాత జోగి రమేష్ వచ్చారని కొనకళ్ల నారాయణరావు వివరించారు.



## జేపీసీకి జమిలి బిల్లులు!

లోక్‌సభలో రెండు బిల్లులను ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్
తీవ్రంగా వ్యతిరేకించిన విపక్షాలు..
డివిజన్ ఓటింగ్‌అనుకూలంగా 269 ఓట్లు..
వ్యతిరేకంగా 198 ఓట్లుమొదటి అడుగులోనే
లభించని 2/3 ఆధిక్యం!
టీడీపీ, శివసేన శిందే వర్గం సంపూర్ణ మద్దతు
రాజ్యాంగానికి, సమాఖ్యస్ఫూర్తికి విరుద్ధం:



అసెంబ్లీల గడువును లోక్ సభతో

## ముడిపెట్టడం సరికాదు: షర్మిల

-జమిలి బిల్లును కాంగ్రెస్ సమర్థించదన్న షర్మిల

బీజేపీ రాజ్యాంగాన్ని అమల్లోకి తీసుకురావాలనుకుంటున్నారని విమర్శ
లోక్ సభలో ఓటింగ్ వ్యవహారం బీజేపీకి బెడిసికొట్టిందని వ్యాఖ్య
జమిలి ఎన్నికల బిల్లులను పార్లమెంటులో ప్రవేశ పెట్టడంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల విమర్శలు గుప్పించారు.

## పశు సంవర్ధక శాఖలో పోస్టుల భర్తీకి చర్యలు

- మంత్రి అచ్చెన్నాయుడు
-297 పోస్టులకు త్వరలో నోటిఫికేషన్
కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రాయితీ రుణాలు
ఏపీ సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని పశుసంవర్ధక శాఖలో 297 పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు.

## అసెంబ్లీల గడువును లోక్ సభతో ముడిపెట్టడం సరికాదు: షర్మిల

జమిలి బిల్లును కాంగ్రెస్ సమర్థించదన్న షర్మిల
బీజేపీ రాజ్యాంగాన్ని అమల్లోకి తీసుకురావాలనుకుంటున్నారని విమర్శ
లోక్ సభలో ఓటింగ్ వ్యవహారం బీజేపీకి బెడిసికొట్టిందని వ్యాఖ్య

జమిలి ఎన్నికల బిల్లులను పార్లమెంటులో ప్రవేశ పెట్టడంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల విమర్శలు గుప్పించారు. భారత రాజ్యాంగంపై బీజేపీ దాడి కొనసాగుతూనే ఉందని మండిపడ్డారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడిచి... బీజేపీ రాజ్యాంగాన్ని అమల్లోకి తీసుకురావాలనుకుంటున్నారని దుయ్యబట్టారు.

పార్లమెంటులో పూర్తి మెజార్టీ లేకపోయినా రాజ్యాంగ వ్యతిరేకంగా బిల్లులను ప్రవేశపెట్టడం... బీజేపీ నిరంకుశ విధానానికి నిదర్శనమని షర్మిల అన్నారు. అసెంబ్లీల గడువును లోక్ సభతో ముడిపెట్టడం సమంజసం కాదని చెప్పారు.

సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న జమిలి బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోందని షర్మిల అన్నారు. రాజ్యాంగ సవరణకు కావాల్సిన మూడింట రెండొంతుల మెజార్టీ బీజేపీకి లేదనే విషయం లోక్ సభలో ఓటింగ్ తో తేలిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూలిపోతే... రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఎందుకు కూలిపోవాలని... ఇందులో ఏమైనా అర్థం ఉందా? అని ప్రశ్నించారు. లోక్ సభలో ఓటింగ్ వ్యవహారం బీజేపీకే బెడిసికొట్టిందని చెప్పారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచే జమిలి బిల్లును కాంగ్రెస్ సమర్థించదని స్పష్టం చేశారు.

## అంబేద్కర్‌ను అవమానించని పార్టీ నుంచి వచ్చా.. నా పూర్తి ప్రసంగాన్ని చూడండి!: అమిత్ షా

కలలో కూడా అంబేద్కర్ ఆలోచనలను
అవమానించలేని పార్టీ నుంచి వచ్చానన్న అమిత్ షా
కాంగ్రెస్ పార్టీయే అంబేద్కర్‌కు వ్యతిరేకమన్న అమిత్ షా
రాజ్యసభ రికార్డుల్లో నా ప్రసంగం ఉందన్న అమిత్ షా

కలలో కూడా అంబేద్కర్ ఆలోచనలను అవమానించలేని పార్టీ, సిద్ధాంతం నుంచి తాను వచ్చానని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. రాజ్యసభలో తాను చేసిన పూర్తి ప్రసంగాన్ని మీడియా కూడా ప్రజలకు చూపించాలన్నారు.

నిన్న రాజ్యసభలో ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ప్రతిపక్షాలు పదేపదే అంబేద్కర్... అంబేద్కర్... అంబేద్కర్ అంటున్నాయంటూ కాంగ్రెస్ సహా విపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో అమిత్ షా.. అంబేద్కర్‌ను అవమానించారంటూ ఇండియా కూటమి నేతలు ఆరోపించారు. ఈ అంశంపై ఆయన ఈరోజు స్పందించారు.

కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌కు వ్యతిరేకమన్నారు. రాజ్యసభలో తాను నిన్న చేసిన వ్యాఖ్యలను వక్రీకరించిందన్నారు. కాంగ్రెస్ దేశంలో అవాస్తవాలను వ్యాపింప చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో తాను చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించిందని, దీనిని తాను ఖండిస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీయే అంబేద్కర్ వ్యతిరేకి.. రిజర్వేషన్ వ్యతిరేకి... రాజ్యాంగ వ్యతిరేక పార్టీ అని ధ్వజమెత్తారు.

కాంగ్రెస్ ఎప్పుడూ అంబేద్కర్ స్మారకాన్ని నిర్మించలేదన్నారు. కానీ బీజేపీ మాత్రం ఆయనకు ఎప్పుడూ గౌరవాన్ని ఇచ్చిందని వ్యాఖ్యానించారు. తన ప్రసంగం రాజ్యసభ రికార్డుల్లో చాలా స్పష్టంగా ఉందని వెల్లడించారు. తాను రాజీనామా చేయాలని ఖర్గే డిమాండ్ చేస్తున్నారని, అలా చేయడానికి తాను సిద్ధమే అన్నారు. కానీ మరో పదిహేనేళ్లు వారు ప్రతిపక్షంలోనే ఉండాలని, తన రాజీనామా వల్ల వారికి వచ్చేదేమీ లేదన్నారు.

## జేపీసీకి జమిలి బిల్లులు!

**లోక్‌సభలో రెండు బిల్లులను ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్**
**తీవ్రంగా వ్యతిరేకించిన విపక్షాలు.. డివిజన్ ఓటింగ్**
**అనుకూలంగా 269 ఓట్లు.. వ్యతిరేకంగా 198 ఓట్లు**
**మొదటి అడుగులోనే లభించని 2/3 ఆధిక్యం!**
**టీడీపీ, శివసేన శిందే వర్గం సంపూర్ణ మద్దతు**
**రాజ్యాంగానికి,**
**సమాఖ్యస్ఫూర్తికి విరుద్ధం: విపక్షాలు**
**దేశ హితం కోసమే జమిలి:**
**అర్జున్‌రామ్ మేఘ్వాల్**
**గైర్హాజరైన 20మంది బీజేపీ ఎంపీలకు నోటీసులు**
**విస్తృత చర్చల నిమిత్తం**
**జేపీసీ పరిశీలనకు బిల్లులు!**
**ఆకు పచ్చ- జమిలికి మద్దతు(269 మంది)**
**ఎరుపు- జమిలికి వ్యతిరేకం(198 మంది)**
**తెలుపు- ఓటింగ్‌కు గైర్హాజరు అయినవారు**

న్యూఢిల్లీ, డిసెంబర్ 17: లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే ఉద్దేశంతో మోదీ సర్కారు చేపట్టిన 'ఒకే దేశం- ఒకే ఎన్నిక'కు సంబంధించి చట్టపరమైన ప్రక్రియ ఎట్టకేలకు మొదలైంది! ఈ అంశంపై అధికార, విపక్షాల మధ్య వాడివేడి చర్చ, బిల్లులను ప్రవేశపెట్టే తీర్మానంపై ఓటింగ్ అనంతరం.. జమిలి ఎన్నికలకు సంబంధించి అత్యంత కీలకమైన రెండు బిల్లులను కేంద్ర న్యాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఆ బిల్లుల్లో ఒకటి.. 129వ రాజ్యాంగ సవరణ బిల్లు, 2024 కాగా, రెండోది కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లు, 2024. జమిలి ఎన్నికలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమంటూ ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలను అర్జున్ రామ్ మేఘ్వాల్ కొట్టిపారేశారు. ఈ ఎన్నికలకు రాజకీయాలతో సంబంధం లేదని తేల్చిచెప్పారు. అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఉభయ సభల ఎన్నికలు, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలు కేంద్ర జాబితాలోనే ఉన్నాయని గుర్తుచేశారు. రాష్ట్రాల అధికారాలను, రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని ఈ బిల్లులు దెబ్బతీయవని, దేశ హితం కోసమే జమిలి ఎన్నికలు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ సూచనల మేరకు.. ఈ బిల్లులను విస్తృత చర్చల నిమిత్తం సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి నివేదించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు చెప్పారు. జేపీసీలో దీనిపై విస్తృత చర్చలు జరుగుతాయని.. జేపీసీ నివేదికను క్యాబినెట్ ఆమోదిస్తుందని, అనంతరం ఈ బిల్లులపై సభలో మరోసారి చర్చ జరుగుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు.

కాగా.. తొలుత ఈ బిల్లులను సభలో ప్రవేశపెట్టడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో దీనిపై ఓటింగ్ జరిగింది. దాంట్లో అనుకూలంగా 269 మంది ఓటు వేయగా, 198 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. కాగా.. జమిలి ఎన్నికలకు పూర్తి మద్దతునిస్తున్నామని టీడీపీ నేత, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రకటించారు. తమ నేత చంద్రబాబు నాయుడు ఇలాంటి వినూత్న ఆలోచనల విషయంలో ఎప్పుడూ ముందు వరుసలో ఉంటారని పేర్కొన్నారు. 2024లో ఎన్నికలకు రూ.10వేల కోట్లకు పైగా ఖర్చయిందని, ఒకేసారి ఎన్నికలు జరిగితే 40% ఖర్చు తగ్గిపోతుందని లా కమిషన్, నీతీ ఆయోగ్ నివేదికలు కూడా సమర్పించాయని గుర్తుచేశారు. లోక్‌సభలో నలుగురు సభ్యులను కలిగి ఉన్న వైసీపీ కూడా ఈ బిల్లుకు మద్దతు తెలిపింది. అలా తెలిపిన ఏకైన ఎన్డీయేతర పార్టీ వైసీపీనే కావడం గమనార్హం. లోక్‌సభలో సభ్యులే లేని బీజేడీ వైఖరి ఇంకా తెలియాల్సి ఉంది. ఆ పార్టీకి రాజ్యసభలో ఏడుగురు సభ్యులున్నారు. ఇక.. విప్ జారీ చేసినప్పటికీ అనేక మంది బీజేపీ సభ్యులే మంగళవారం ఓటింగ్ సమయంలో సభకు గైర్హాజరు కావడం గమనార్హం. అలా సభకు రాని 20 మంది బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ నోటీసులు పంపింది. మంగళవారం సభలో 467 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. అందులో మూడింట రెండువంతుల మంది అంటే.. 311 మంది! కానీ అనుకూలంగా వచ్చిన ఓట్లు 269 మాత్రమే. సాధారణంగా రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదానికి సభలో మూడింట రెండొంతుల మంది సభ్యుల ఆమోదం అవసరం. బిల్లులను ప్రవేశపెట్టడానికి 2/3 మెజారిటీ అవసరం లేదుగానీ.. ఆ మెజారిటీని అధికార పక్షం ఇప్పుడే సమకూర్చుకోలేకపోవడం ఈ బిల్లు భవిష్యత్తును సూచిస్తోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.



**15 పార్టీలు వ్యతిరేకం..32 అనుకూలం**

కాంగ్రెస్, ఎన్సీపీ (ఎస్పీ), సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, శివసేన (యూబీటీ), టీఎంసీ, అకాలీదళ్, ఎంఐఎం, ఐయూఎంఎల్, ఆరెస్పీ సహా 15 పార్టీలు ఈ బిల్లులను వ్యతిరేకించగా.. బీజేపీ, తెలుగుదేశం పార్టీ, శివసేన (శిందే వర్గం) సహా 32 పార్టీలు సమర్థించాయి. రాజ్యాంగ మౌలిక స్వభావంపై ఈ బిల్లులు దాడి చేస్తున్నాయని, రాజ్యాంగంలోని కొన్ని అంశాలను పార్లమెంట్ కూడా మార్చలేదని కాంగ్రెస్ సభ్యులు మనీశ్ తివారీ, గౌరవ్ గొగోయ్ విమర్శించారు. రాష్ట్రాల ఎన్నికలను కూడా నిర్ణయించడం రాజ్యాంగానికి వ్యతిరేకమని మనీశ్ తివారీ మండిపడ్డారు. "ఇది రాజ్యాంగ వ్యతిరేక బిల్లు. దేశ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం. మేం దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం" అని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ అన్నారు. "కేంద్ర ప్రభుత్వం పడిపోయినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎందుకు పడిపోవాలి?" అని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ప్రశ్నించారు. వేరొకరి టైమ్‌టేబుల్ కోసం.. ప్రజా తీర్పు మేరకు పాలన సాగిస్తున్నవారి టైమ్‌టేబుల్ ఎందుకు కుచించుకుపోవాలి?" అని నిలదీశారు. ఒకవేళ ప్రస్తుత వ్యవస్థను జమిలి ఎన్నికలతో మార్చేసినా.. భవిష్యత్తులో కేంద్రంలోగానీ, రాష్ట్రంలోగానీ ప్రభుత్వం కూలిపోతే మళ్లీ ఇదే తరహా గందరగోళం ఏర్పడుతుందని థరూర్ అభిప్రాయపడ్డారు. కాబట్టి ఇప్పుడు జరుగుతున్న వ్యవహారమంతా నిరర్థకం, నిష్ఫలమని వ్యాఖ్యానించారు.

ఇక.. జమిలి ఎన్నికలు నియంతృత్వానికి దారితీస్తాయని సమాజ్‌వాదీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్ విమర్శించారు. దేశంలో భిన్నత్వాన్ని, సమాఖ్య స్ఫూర్తిని ఈ బిల్లు దెబ్బతీస్తుందని ఆయన ఆందోళన వెలిబుచ్చారు. లోక్‌సభ పదవీకాలానికి, శాసనసభ పదవీకాలానికి ఎలా ముడిపెడతారని తృణమూల్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ ప్రశ్నించారు. ఈ బిల్లులు రాష్ట్రాల శాసనసభలకు ఉన్న స్వతంత్ర ప్రతిపత్తిని హరిస్తాయని అన్నారు. జమిలి ఆచరణ సాధ్యం కాదని, అది దేశంలో నియంతృత్వపాలనకు దారితీస్తుందని.. ప్రజాస్వామ్యం, వైవిధ్యం దెబ్బతింటాయని డీఎంకే నేత టీఆర్ బాలు అన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ స్ఫూర్తికి ఈ బిల్లులు వ్యతిరేకమని ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. ఇక.. జమిలి ఎన్నికలకు తమ పార్టీ వ్యతిరేకమని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా స్పష్టం చేశారు. 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' విధానం సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందని, నియంతృత్వానికి దారితీస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. కాగా, భారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ నెహ్రూ–గాంధీ కుటుంబం వ్యక్తిగత జాగీరుగా, సొంత ఆస్తిగా మార్చుకొందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శించారు. పార్లమెంటును మోసగించిందని ఆరోపించారు. మంగళవారం రాజ్యసభలో రాజ్యాంగంపై జరిగిన చర్చ ముగింపు సందర్భంగా ఆయన ప్రసంగించారు. భావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకోవడానికే నెహ్రూ ప్రథమ రాజ్యాంగ సవరణను తీసుకొచ్చారని తెలిపారు.

**31 మంది సభ్యులు.. 90 రోజులు**

శుక్రవారంతో శీతాకాల సమావేశాలు ముగియనున్న నేపథ్యంలో ఆలోగానే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ బిల్లులపై జేపీసీని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అలా చేయలేకపోతే ఈ బిల్లులు మురిగిపోతాయి. వచ్చే సమావేశాల్లో మళ్లీ వీటిని ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. కమిటీలో సభ్యుల కూర్పు.. సభలో ఆయా పార్టీలకు వచ్చిన సీట్లపై ఆధారపడి ఉంటుంది. సభలో అత్యధిక సీట్లున్న అతిపెద్ద పార్టీ బీజేపీ కాబట్టి జేపీసీలో ఆ పార్టీ సభ్యులు ఎక్కువ మంది ఉంటారు. కమిటీకి నాయకత్వం వహించే అవకాశం కూడా ఆ పార్టీకే దక్కుతుంది. జేపీసీలో గరిష్ఠంగా 31 మంది ఎంపీలు ఉంటారు. అందులో 21 మంది లోక్‌సభ నుంచి ఉంటారు. జేపీసీ 90 రోజుల్లోగా నివేదికను సమర్పించాల్సి ఉంటుంది. అవసరమైతే ఆ గడువును పొడిగించవచ్చు.

ఆర్థిక వ్యవస్థకు ఊపు
ఎన్నికల ప్రక్రియకు జోష్: కోవింద్

న్యూఢిల్లీ, డిసెంబరు 17: జమిలి ఎన్నికలు జరపాలని సంకల్పించిన కేంద్రం నిర్ణయానికి మాజీ రాష్ట్రపతి కోవింద్ మద్దతు పలికారు. 'ఒకే దేశం– ఒకే ఎన్నిక' ఎన్నికల ప్రక్రియలో జోష్ తెస్తుందని, దేశ ఆర్థిక వ్యవస్థకూ ఊపు తెస్తుందని పేర్కొన్నారు. మంగళవారం కోల్‌కతాలో జరిగిన ఓ కార్యక్రమంలో కోవింద్ మాట్లాడారు. జమిలి ద్వారా జీడీపీ 1.5 పాయింట్ల మేర మెరుగుపడితే ఇప్పుడున్న జీడీపీకి మరో 10శాతం పెరిగి.. త్వరలోనే మనదేశం ప్రపంచంలోనే ఎకనామిక్ సూపర్ పవర్‌గా టాప్–4 జాబితాలోకి చేరుతుందని పేర్కొన్నారు. కాగా జమిలి కోసం కేంద్ర బీజేపీ సర్కారు నినాదం 'ఒకే దేశం–ఒకే ఎన్నిక' వెనుక 'వన్ నేషన్–నో ఎలెక్షన్' ఉద్దేశం ఉందని ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బెంగళూరులో విమర్శించారు.

## జల్ జీవన్ మిషన్‌లో రూ.4వేల కోట్లు దుర్వినియోగం: పవన్

విజయవాడ:గత వైసీపీ ప్రభుత్వంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. జల్ జీవన్ మిషన్లో గత ప్రభుత్వం ?4 వేల కోట్లు దుర్వినియోగం చేసిందని విమర్శించారు. గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో విజయవాడలో బుధవారం జల్ జీవన్ మిషన్ అమలుపై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్లో పవన్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. జల్ జీవన్ మిషన్ను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ప్రధాని మోదీ కల అదే..తాగు నీటి సమస్యతో అనేక మంది ఇబ్బంది పడుతున్నారని.. ఈ సమస్య పరిష్కారాన్ని తొలి ప్రాధాన్యంగా తీసుకుంటున్నామని చెప్పారు. జనవరి నెలాఖరుకు డీపీఆర్ తీసుకుని జల్ శక్తి మంత్రికి ప్రతిపాదన పంపిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరికీ నిరంతరం పరిశుభ్రమైన నీటిని అందించాలనే ఆకాంక్షతో జల్ జీవన్ మిషన్ ప్రారంభమయిందని పవన్ అన్నారు. ప్రతి మనిషికి రోజుకు సగటున 55లీటర్ల పరిశుభ్రమైన నీరు ఇవ్వాలనేది ప్రధాని మోదీ కల అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ?70 వేల కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరినట్టు చెప్పారు.

## పార్టీకి ద్రోహం చేసే పనిచేయను.. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల

విజయవాడ : పార్టీకి ద్రోహం చేసే పని తానెప్పుడూ చేయనని, పార్టీకి తానెప్పుడూ విధేయుడిగానే పని చేస్తానని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు చెప్పారు. మాజీ మంత్రి జోగి రమేష్‌తో తనకు ఎటువంటి సంబంధాలు లేవని, విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఘటన యాధృచ్ఛికంగా జరిగిందని చెప్పారు. గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ ఆహ్వాన కమిటీ వాళ్ల ఆహ్వానం మేరకే తాను ఆ కార్యక్రమానికి వెళ్లానని, జోగి రమేష్ వస్తున్నారన్న సమాచారం తనకు ఏమాత్రం తెలియదన్నారు. తాను అక్కడకు వెళ్లిన తర్వాత జోగి రమేష్ వచ్చారని కొనకళ్ల నారాయణరావు వివరించారు.

గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని వివాదం చేయకూడదన్న ఉద్దేశంతోనే జోగి రమేష్ వచ్చినా ఆ కార్యక్రమంలో పాల్గొనాల్సి వచ్చిందని నారాయణరావు తెలిపారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి అన్ని విషయాలు వివరిస్తానని స్పష్టం చేశారు. రేషన్ బియ్యం కేసులో పేర్ని నానిని కాపాడాల్సిన అవసరం కూటమి నేతలకు లేదన్నారు. పేర్ని నాని చేసిన తప్పుకు శిక్ష అనుభవించక తప్పదని చెప్పారు.

## పశు సంవర్ధక శాఖలో పోస్టుల భర్తీకి చర్యలు.. మంత్రి అచ్చెన్నాయుడు



**-297 పోస్టులకు త్వరలో నోటిఫికేషన్**
**కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రాయితీ రుణాలు**
**ఏపీ సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం**

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని పశుసంవర్ధక శాఖలో 297 పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. బుధవారం ఏపీ సచివాలయంలో పశుసంవర్ధక, మత్స్య శాఖల ఉన్నతాధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నారు.

వడ్డీ రాయితీతో రుణాలు..

పశు కిసాన్ క్రెడిట్ కార్డులపై మూడు శాతం వడ్డీ రాయితీతో రూ.2 లక్షల వరకు రుణాలను ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఏపీలో తీర ప్రాంత అభివృద్ధికి నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. మత్స్యకారుల బోట్లకు ఇంధన రాయితీలతో ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఆగిపోయిన మత్స్యకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధి హామీ అనుసంధానంతో పశువుల షెడ్ల నిర్మాణం, గడ్డి పెంపకం మరింత ఎక్కువ మంది లబ్దిదారులకు అందించేందుకు నివేదిక పంపాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు.

## పంచాయతీల అభివృద్ధికి అందరూ కృషి చేయాలి

రుద్రవరం, డిసెంబర్ 18 :

గ్రామ పంచాయతీల అభివృద్ధికి అందరూ కృషి చేయాలని నంద్యాల జిల్లా డిపిఓ షేక్ జమీ ఉల్లా తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక పై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ముగింపు శిక్షణ కార్యక్రమంలో డిపిఓ పాల్గొని పంచాయతీలో ఉన్న నిధులను బట్టి అభివృద్ధి పనులు చేపట్టే విధానం పంచాయతీలో మౌలిక వసతులు ప్రజలకు సౌకర్యాలు కల్పించే తొమ్మిది విధానపరమైన అంశాలపై సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా అధికారులు సాధించిన అభివృద్ధి లక్ష్యాలపై డిపిఓ కు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి, ఏవో సుబ్రహ్మణ్యం, సీనియర్ అసిస్టెంట్ షద్రక్ బాబు, జూనియర్ అసిస్టెంట్ హరికిషన్, హెల్త్ సూపర్వైజర్ నాగప్రసాద్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### నేడు కిషోర్ వికాసం పై శిక్షణ

రుద్రవరం, డిసెంబర్ 18 (ఆంధ్రప్రభ) స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో నేడు కిషోర్ వికాసం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు తప్పనిసరిగా హాజరు అవ్వాలని ఎంపీడీవో తెలిపారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిపిఓను కోరిన మహిళలు

రుద్రవరం, డిసెంబర్ 18 :

కాలనీలలో నెలకొన్న త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని నంద్యాల డిపిఓ షేక్ జమీఉల్లా ను బుధవారం మహిళలు కోరారు. మండల కేంద్రమైన రుద్రవరం లోని దళిత కాలనీలలో త్రాగునీటి సమస్య నెలకొని సుమారు రెండు నెలల కావొస్తుంది. అయితే సంబంధిత అధికారులు త్రాగునీటి సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మండల పరిషత్ సమావేశ భవనంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమానికి హాజరైన డిపిఓ షేక్ జమీఉల్లాను మహిళలు కలిసి తమ కాలనీలలో సుమారు రెండు నెలల నుండి తాగునీటి సమస్య నెలకొందని అధికారులు ఇప్పుడు అప్పుడు పరిష్కరిస్తామంటూ చెప్తూ కాలయాపన చేస్తున్నారే తప్ప నేటికీ త్రాగునీటి సమస్య పరిష్కారం కాలేదని వాపోయారు. మరో ఐదు రోజుల్లో క్రిస్టమస్ వేడుకలు ప్రారంభం అవుతాయని త్రాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని తమ కాలనీలలో త్రాగునీటి సమస్య పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలని డిపిఓను కోరారు. మహిళల సమస్య విన్న డిపిఓ వీలైనంత త్వరగా త్రాగునీటి సమస్యను పరిష్కరించి కాలనీలలో త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని మహిళలకు హామీ ఇచ్చారు. త్రాగునీటి సమస్య త్వరగా పరిష్కరించాలని రెండు రోజుల్లో తాను మళ్ళీ వస్తానని ఈలోగా కాలనీలో త్రాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు.

## మహానంది ఉద్యోగులు ప్రవర్తన నియమావళి పాటించాల్సిందే



మహానంది,డిసెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)

ఆలయంలో విధులు నిర్వహించే రెగ్యులర్, ఏజెన్సీ సిబ్బంది తప్పనిసరిగా తెల్లచొక్కా, తెల్ల పంచ ధరించాలని మహానంది ఈవో నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు మేరకు బుధవారం ఆయన మాట్లాడారు. సిబ్బంది అందరూ నుదుట తిలక ధారణతో విధులకు హాజరు కావాలన్నారు. విధుల్లో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ గుర్తింపు కార్డులను తప్పకుండా ఉంచుకోవాలన్నారు. భక్తులతో మర్యాదగా మెలగాలని సూచించారు.




బెస్ట్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ అవార్డు దక్కించుకున్న నంద్యాల డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి గారికి హార్దిక శు భాకాంక్షలు

# రహదారుల భద్రతా ప్రమాణాలకు పటిష్ట చర్యలు






### వివిధ ప్రాంతాలలో ప్రమాద సంకేత సూచికల ఏర్పాటు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో విస్తృతంగా అవగాహన

నంద్యాల క్రైం, డిసెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):

జిల్లాలో రహదారుల భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించేందుకు, రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల పట్టణంలోకి ప్రవేశించు వివిధ మార్గాలలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా గ ఆధ్వర్యంలో చాపిరేవుల, వెంకటేశ్వరపురం, రైతు నగరం, అయ్యలూరి మెట్ట మొదలగు ప్రాంతాలలో సైన్ బోర్డ్స్ (రోడ్డు ప్రమాద సంకేత సూచికలు) ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాక నంద్యాల పట్టణంలో, వివిధ బ్లాక్ స్పాట్ల (ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలలో) ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా మరియు వాహనాల వేగాన్ని నియంత్రించుటకు స్పీడ్ బ్రేకర్లు, ప్రమాదాల గుర్తింపు సూచికల బోర్డులు, జిగ్ జాగ్ బారికేడింగ్ బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది. నంద్యాల జిల్లా పోలీసులు జిల్లాలో ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా రోడ్డు ప్రమాదాల నివారణకు పాఠశాలలు, కళాశాలు, ముఖ్యమైన కూడళ్ళు, రద్దీ ప్రదేశాలు, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ విస్రుత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

## సాగునీటి సంఘాల వేల్పనూరు డి.సి.నెంబర్-2 కు అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు ల ఏకగ్రీవం చేయడానికి కృషిచేసిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా సన్మానం చేసిన అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు.

పాములపాడు డిసెంబర్ 18 (రిపబ్లిక్ న్యూస్):-

పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన అవార్డు గ్రహీత %ు% అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు ఇటీవల జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలలో గెలుపొందిన అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు కలిసి డిసి నెంబర్-2 కు వేల్పనూరులో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు, పాములపాడు మండలంలోని నాయకులు కలిసి శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం అందరూ కలిసి వేల్పనూరు, మద్దూరు, వాడాల, వేంపెంట సాగునీటి సంఘాల డిసీ నెంబర్-2 కు అధ్యక్షుడిగా ఎన్నికైన మద్దూరు తిమ్మారెడ్డికి, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఆల్ఫ్రెడ్ లకు శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి, ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ వేల్పనూరు డి.సి.నెంబర్- టు కు అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు ఎన్నికల ఏకగ్రీవానికి సహకారం అందించిన నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాంద్ర. శివానందరెడ్డి, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గిత్త.జయసూర్య లకు అందరూ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్-కడియం. వెంకటేశ్వర్లు, మద్దూరు తిమ్మారెడ్డి, వాడాల జనార్ధన్ రెడ్డి, బానకచర్ల బండమూరి.చంద్రశేఖర్, శ్రీనివాసులు గౌడ్, ప్రసాదరావు, తదితరులు పాల్గొనడం జరిగింది.



# రుణాల మంజూరులో బ్యాంకర్లు మానవతా కోణంలో వ్యవహరించాలి

బ్యాంకర్లు, వివిధ శాఖల
అధికారులు సమన్వయంతో పని చేయాలి
జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, డిసెంబర్ 19:- రుణాల మంజూరులో బ్యాంకర్లు మానవతా కోణం లో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా బ్యాంకర్లకు సూచించారు...

బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బ్యాంకర్లకు సంబంధించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ మరియు జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు, సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్దిదారులకు రుణాల మంజూరును ప్రోత్సహించాలని బ్యాంకర్లకు సూచించారు..సంక్షేమ పథకాలతో పాటు బ్యాంకుల ద్వారా రుణాల మంజూరుకు ఇతరత్రా ఎన్నో అవకాశాలు ఉంటాయని, వాటి ద్వారా అవసరంలో ఉన్న పేదలకు రుణాలిచ్చి ఆదుకోవాలని కలెక్టర్ సూచించారు..ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరు లో పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూకో బ్యాంక్, ధనలక్ష్మి బ్యాంక్, ఐడిబిఐ, కరూర్ వైశ్య బ్యాంక్, కో ఆపరేటివ్ బ్యాంక్ లు వెనుకబడి ఉన్నాయని, పురోగతి సాధించాలని కలెక్టర్ సంబంధిత బ్యాంక్ అధికారులను ఆదేశించారు..

పబ్లిక్, ప్రైవేట్ బ్యాంక్ ల్లో రెండు,మూడు బ్యాంకులు తప్ప మిగిలిన బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడంలో చాలా బాగా పురోగతి సాధించారని, అయితే టర్మ్ లోన్స్ ఇవ్వడంలో మాత్రం చాలా వెనుకబడి ఉన్నారని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ, మత్స్య శాఖ, పశు సంవర్ధక, హార్టికల్చర్ శాఖల అధికారులు రైతులు, ఇతర లబ్దిదారులకు టర్మ్ లోన్స్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..కనీసం 50 మందికి జీవనోపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు..

రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డు ల ద్వారా రుణాల మంజూరు కు సంబంధించి 13500 దరఖాస్తులు బ్యాంకులకు ఇవ్వగా, అందులో 6544 దరఖాస్తులు మాత్రమే మంజూరయ్యాయన, మిగిలినవి తిరస్కరించారని పశు సంవర్ధకశాఖ జెడి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దరఖాస్తుల తిరస్కరణకు గల కారణాలను తెలియజేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా బ్యాంకర్లకు సూచించారు.. బ్యాంకర్లు, వివిధ శాఖల అధికారులతో ఒక వాట్సప్ గ్రూపును క్రియేట్ చేసి, గ్రూప్ లో పథకాల వారీగా ఆయా శాఖలకు చెందిన దరఖాస్తులు ఎన్ని మంజూరు అయ్యాయి, ఎన్ని తిరస్కరించారు, కారణాలు ఏంటి అని తెలియచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ కు సూచించారు..

సిసిఆర్సి కార్డుదారులకు పంట రుణాలు ఇప్పించేందుకు మండల వ్యవసాయ శాఖ అధికారులు కౌలు రైతులను బ్యాంక్ లతో టై అప్ చేసే విధంగా షెడ్యూల్ రూపొందించుకుని రుణాలు ఇప్పించాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు..

ప్రధానమంత్రి ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రాం, విశ్వకర్మ యోజన పథకాలకు సంబంధించిన దరఖాస్తులను డిసెంబర్ 31వ తేదీ నాటికి పరిష్కరించాలని, అదే విధంగా జనవరి 15వ తేదీ లోపు న పెండింగ్ లో ఉన్న ముద్ర లోన్ దరఖాస్తులను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు...

టిడ్కో గృహాలకు సంబంధించి బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న ప్రక్రియలను పూర్తి చేసి లబ్దిదారులకు ఇళ్లు అప్పగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..

రైతుల ఆత్మహత్యలకు సంబంధించి ప్రిలిమినరీ రిపోర్ట్ కు, ఆత్మహత్యలకు గల కారణాలతో నివేదికను తనకు సమర్పించాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు..కూలీలతో అవసరం లేకుండా పంట కోత ల పనులు చేసే చిన్నచిన్న పరికరాలు ఏవి ఉన్నాయో వాటిని రైతులకు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు.

సిబిఆర్ఎస్ఈటిఐ ద్వారా వివిధ రంగాల్లో శిక్షణ ఇస్తున్న వారికి ఉపాధి కూడా కల్పించే విధంగా కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు..

సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామచంద్ర రావు,నాబార్డ్ డిడియం సుబ్బా రెడ్డి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ గిరిధర్ బెహేర, కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్,జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల అధికారులు, లీడ్ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## కుటుంబానికి ఆసరా

మహానంది, డిసెంబరు18,
(రిపబ్లిక్ న్యూస్):



తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే కుటుంబానికి కొండంత ఆసరా అని తెలుగుదేశం పార్టీ ఎం ఆర్ పి ఎస్ నాయకులు మధు అన్నారు. బుధవారం శ్రీశైల నియోజకవర్గం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని 223 బూత్ లో పార్టీ సభ్యత్వం పై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకురాలు శశికళా కొండారెడ్డి, మహేశ్వర రెడ్డి ల ఆదేశాల మేరకు సభ్యత్వకార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువకులు పాల్గొన్నారు.

## నంద్యాల పట్టణానికి చెందిన ఎస్బిఐ కాలనీకి చెందిన మహిళ కనబడుటలేదు

నంద్యాల క్రైం, డిసెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):



పట్టణంలోని ఎస్బిఐ కాలనీకి చెందిన గడ్డం రమాదేవి (42) అను మహిళ ఈనెల 17వ తేదీ రాత్రి 10.00 గంటల సమయంలో ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయినది. ఇంతవరకు ఇంటికి తిరిగి రాలేదు. నంద్యాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు కనిపించడం లేదని కేసు నమోదు చెయ్యడమైనది. కావున ఈమె గురుంచి ఆచూకి తెలిసినవారు 9121101087, 9951093349, 8897961749, 9160138987 ఈ ఫోన్ నెంబర్లను తెలియజేయాలని రెండవ పట్టణ పోలీస్ వారు కోరారు.

### రాష్ట్ర డిజిపి నుండి ప్రశంసా పత్రాలు అందుకున్న...

# కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ , పోలీసు అధికారులు.







**జాతీయ లోక్ అదాలత్ లో 7,913 కేసులను పరిష్కరించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన కర్నూలు జిల్లా పోలీసులు.**

**ఇటీవల ముగిసిన జాతీయ లోక్ అదాలత్లో అత్యధిక కేసులను పరిష్కరించుటలో ప్రతిభ కనబర్చిన కర్నూలు జిల్లా పోలీసులు.**

కర్నూలు, డిసెంబర్ 18, రిపబ్లిక్ న్యూస్ ::

డిసెంబరు 14న జిల్లాలో ముగిసిన జాతీయ లోక్ అదాలత్ లో రాష్ట్రంలోనే అత్యధిక కేసులను పరిష్కరించిన జిల్లాగా కర్నూలు జిల్లా పోలీసుశాఖ మొదటి స్థానంలో నిలిచిందని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ బుధవారం తెలిపారు.

లోక్ అదాలత్ లో 7,913 కేసులను పరిష్కరించుటలో క్రియాశీలకంగా పని చేసిన జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ , డిసిఆర్బి సిఐ గుణశేఖర్ బాబు, కర్నూలు మూడవ పట్టణ సిఐ శేషయ్య, కోర్టు మానిటరింగ్ హెడ్ కానిస్టేబుల్ మనోహర్, కర్నూలు త్రీ టౌన్ కానిస్టేబుల్ జాన్సన్, కర్నూలు తాలుకా కానిస్టేబుల్ తిక్కస్వాములను రాష్ట్ర డిజిపి సిహెచ్. ద్వారకా తిరుమలరావు డిజిపి కార్యాలయంలో బుధవారం ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ...

జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషనలలో లోక్ అదాలత్ లో పరిష్కారానికి అర్హత కలిగిన కేసులను ముందుగా గుర్తించి, ఆయా కేసుల్లో ఫిర్యాదిదారులు మరియు కక్షిదారుల మధ్య సమన్వయం సాధించేందుకు క్షేత్ర స్థాయిలో చక్కని ప్రణాళితో పని చేసామన్నారు.

న్యాయస్థానాల విలువైన సమయాన్ని ఆదా చేయడంతోపాటు, స్వల్ప వివాదాలు, క్షణికావేశం పై నమోదైన కేసుల్లో ఇరు వర్గాలను డిసెంబరు 14న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ నందు ప్రవేశ పెట్టడంతో, న్యాయస్థానం ముందు హాజరై, ఇరువర్గాలు రాజీ పడినట్లుగా వెల్లడించడంతో 7,913 కేసులను పరిష్కరించామన్నారు.

భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ పిలుపునిచ్చారు.

రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ మెగా లోక్ అదాలత్లో 17,138 కేసులు డిస్పోజ్ కాగా, వాటిలో కర్నూలు జిల్లా పోలీసులు 7,913 కేసులను డిస్పోజ్ చేసి, రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచారని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఐపియస్ తెలిపారు.

ప్రథమ స్థానంలో కర్నూలు జిల్లా, ద్వితీయ స్థానంలో విజయనగరం జిల్లా , తృతీయ స్థానంలో కృష్ణా జిల్లాలు నిలిచాయి.

ఈ కార్యక్రమంలో సిఐడి అడిషనల్ డిజి డా. రవిశంకర్ అయ్యాన్నార్, లా అండ్ ఆర్డర్ ఐజి సీహెచ్.శ్రీకాంత్, ఈగల్ ఐజి ఆకె రవికృష్ణ, రైల్వే మరియు స్పోర్ట్స్ ఐజిపి కే.వి.మోహనరావు పలువురు ఉన్నతాధికారులు, ఇతర జిల్లాల ఎస్పీలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్యాలలో శిక్షణ నివ్వండి




**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి , డిసెంబర్ 18, రిపబ్లిక్ న్యూస్ ::

నిరుద్యోగ యువత వివిధ వృత్తి నైపుణ్య రంగాల్లో రాణించేందుకు ఉపాధి శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా నైపుణ్య కమిటీ సమావేశం నిర్వహించారు.

లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు వివిధ ఉపాధి రంగాలలో వృత్తి నైపుణ్యాల శిక్షణ ఇచ్చి ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలోని పారిశ్రామిక రంగ యూనిట్ల నెలకొల్పనలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవసరమయ్యే వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న స్కిల్ హబ్స్, స్కిల్ కాలేజ్ ట్రైనింగ్స్, జాబ్ మేళాల గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలన్నింటినీ గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పిఎంఈజిపి, పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద మంజూరు చేస్తున్న యూనిట్లకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.




# "కిసాన్ మేళాను" ప్రారంభించిన మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి

**ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన వంగడాలు, పంట సాగులో కొత్త మెళకువలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటివి రైతులు అందిపుచ్చుకోవాలి**

**భవిష్యత్తులో వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పెరుగుతుందన్న మంత్రి**

**ఆకట్టుకున్న వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనలు**

నంద్యాల ప్రతినిధి , డిసెంబర్ 18, రిపబ్లిక్ న్యూస్ ::

మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు, అధిక దిగుబడి ఇచ్చే నూతన వంగడాలు, పంట సాగులో నూతన విధానాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటివి అందిపుచ్చుకొని రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిలు పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ లోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం మైదానంలో ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నేడు నంద్యాల జిల్లా కలెక్టరేట్ లో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా మైదానంలో నిర్వహించిన "కిసాన్ మేళా" కార్యక్రమాన్ని మంత్రులు, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా తదితరులు జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ ఏడిఆర్ఆర్ డా. ఎం జాన్సన్, ఆచార్య ఎన్ జి రంగా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ శారదా జయలక్ష్మి దేవి, బోర్డు మాజీ సభ్యులు భగీరథ చౌదరి, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులను అవలంబించి అధిక దిగులు సాధించాలని ఆకాంక్షించారు. తూర్పు ప్రాంతంలో ఎన్నో కాలువలు ఉన్నాయని మన ప్రాంతంలో కేసీ కెనాల్ మాత్రమే ఉండేది అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు ఎస్ఆర్బిసి, తెలుగు గంగ, బానకకచర్ల తదితర సాగునీటి ప్రాజెక్టులకు పునాది వేసి రాయలసీమ ప్రాంతానికి నీళ్లు అందించి సస్యశ్యామలం చేశారన్నారు. జిల్లాలో రైతుల కోసం ఏర్పాటుచేసిన ఆగ్రో, షుగర్ ఫ్యాక్టరీలు అంతరించి ఉపాధి లేకుండా చేశాయన్నారు. గతంలో ఐదు లక్షల ఎకరాలు పత్తి పండించే రైతులు నేడు లక్ష ఎకరాలకు పరిమితమై ఉన్నారని ఇందుకు గల కారణాలను అన్వేషించాలని మంత్రి పేర్కొన్నారు. అలగనూరు ప్రాజెక్ట్ పూర్తి అయితే 40 టీఎంసీ లనీరు నిల్వ ఉంటుందని, అలాగే పోలవరం పూర్తయితే శ్రీశైలం వాటర్ ను పుష్కళంగా మనమే వాడుకోవచ్చని మంత్రి తెలిపారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం బాధాకరమని, రైతుల పంటలకు గిట్టుబాటు కల్పించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం గురించి పూర్తి అవగాహన ఉన్న, నిత్యం పొల్లాల్లో ఉండే రైతన్నలకు తాము కొత్తగా వ్యవసాయంలో మెళుకువలు చెప్పే పరిస్థితి ఉత్పన్నం కాదన్నారు. తాము కూడా రైతు కుటుంబం నుంచే వచ్చామని, చిన్నతనంలో మా తల్లిదండ్రులుకు వ్యవసాయ పనుల్లో సాయపడేవాళ్లమన్నారు.. అయితే నేడు కాలం మారిందని అందుకనుగుణంగా.. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, అధిక దిగుబడి ఇచ్చే నూతన వంగడాలు, పంటల సాగులో సరికొత్త విధానాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటివి చూసి రైతులు కూడా నూతన వ్యవసాయ విధానాలకు అలవాటు పడాలన్నారు. శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడి తక్కువ శ్రమతో ఎక్కువ దిగుబడి సాధించే.. శనగ, కొర్రలు, ప్రొద్దు తిరుగుడు, మొక్క జొన్న వంటి నూతన వంగడాలను ఆవిష్కరిస్తున్నారని వాటిని అందిపుచ్చుకోవడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలన్నారు. సాంకేతికతను, నూతన వంగడాలను ఉపయోగించి, వ్యవసాయంలో మెరుగైన పలితాలు సాధించవచ్చన్నారు. ఇప్పటికైనా రైతులు తమ ఆలోచన విధానం మార్చుకోవడం



ద్వారా అతి తక్కువ ఖర్చుతో అధిక పంట దిగుబడులు సాధించే విధంగా ఆధునిక వ్యవసాయ విధానాలను అవలంభించాలని మంత్రి పిలుపునిచ్చారు. భూపరీక్షలు (సాయిల్ టెస్టింగ్) చేసినప్పుడు, పంట మార్పిడి అవసరమని, తరచుగా ఒకే పంటను వేయడం, ఎరువులు వినియోగం ఎక్కువ కావడం వల్ల భూసారం తగ్గిపోతుందన్నారు. నేడు మార్కెట్ లో ఒక పంటకు రేటు ఎక్కువ ఉందని తెలిస్తే అందరూ అదే పంటను వేయడం వంటి కారణాలతో ఆ పంట ఉత్పదాకత పెరిగి, దిగుబడి వచ్చే నాటికి ఆ పంటకు మార్కెట్ లో డిమాండ్ తగ్గడంతో రైతుకు గిట్టుబాటు ధర అందని పరిస్థితి నెలకొంటుందన్నారు. కాబట్టి పంటలను సమతుల్యం చేసుకోవాల్సిన బాధ్యత కూడా రైతులపై ఉంటుందన్నారు. నేడు వ్యవసాయానికి కూలీల కొరత కూడా తీవ్రంగా వేధిస్తోందని, కూలీ ఖర్చులను తగ్గించుకోవడానికి, నేడు యాంత్రీకరణను పెంచుకోవడం ఒక్కటే మార్గమన్నారు. ప్రభుత్వం కూడా సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను కూడా అందిస్తోందని వాటిని వినియోగించుకోవాలన్నారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన డ్రోన్ సదస్సు ద్వారా.. వ్యవసాయ రంగంలో రానున్న రోజుల్లో డ్రోన్ ల వినియోగం మరింత పెరగనుందన్నారు. డ్రోన్ ల ద్వారా స్ప్రే చేయడం వంటివి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ హబ్ ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వ్యవసాయ రంగంలో వచ్చిన వినూత్న పరికరాలను అందిపుచ్చుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా రైతులు మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో కూడా పోలవరం నిర్మాణం పూర్తయితే, రాయలసీమ సస్యశ్యామలం అవుతుందనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నదుల అనుసంధానానికి తెరతీశామన్నారు. ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వాలనే ఆలోచనతో త్వరలో మరిన్ని ప్రాజెక్టులు పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో నీరు %-% చెట్టు అనే కార్యక్రమం చేపట్టడం ద్వారానే నేడు రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరగడానికి ప్రధాన కారణమన్నారు. మాది రైతు ప్రభుత్వం.. రైతులకు అండగా ఎప్పుడూ మా ప్రభుత్వం ఉంటుందని భరోసా ఇచ్చారు.. ఈ సందర్భంగా రైతు కార్మికులు, రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పరిశోధకులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.. అలాగే స్థానికంగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ను మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రైతు బిడ్డగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో 5.9 లక్షల ఎకరాలు సాగునీటి కాలువల కింద సాగవుతున్నాయని... రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకుని అందుకు అనుగుణంగా పంటలు వేసుకొని మంచి దిగుబడులు సాధించాలన్నారు. ఎరువులు మోతాదుకు మించి వినియోగించడం వల్ల భూములు నిర్వీర్యం అయిపోతున్నాయన్నారు. రైతులు అనురాధనా పద్ధతులను అవలంబించి మిశ్రమ పంటలు వేసుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలన్నారు. పండిస్తున్న చిరుధాన్యాలకు వ్యాల్యూ ఎడిషన్, ప్యాకింగ్ మార్కెటింగ్











సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. 70 వేల హెక్టార్లలో ఒకే సెనగ పంటకు పరిమితమై మిగిలిన 9 నెలల కాలం వృధాగా ఉంచకుండా ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా రైతులను మోటివేట్ చేయాలన్నారు. ప్రతి కుటుంబం ఉపాధి పరిశ్రమగా మారాలని కలెక్టర్ తెలిపారు. అధునాతన పద్ధతులను అందిపుచ్చుకొని చక్కటి వ్యవసాయం చేసే సత్తా రైతుల్లో ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతకుముందు కిసాన్ మేళాలో భాగంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ ఉత్పత్తులను, ఏర్పాటు చేసిన స్టాళ్లను సైతం మంత్రులు, కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కిసాన్ మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ గ్రామాల నుంచి రైతులు పండించి తీసు కొచ్చిన వ్యవసాయ ఉత్పత్తులు భళా అనిపించాయి. అనంతరం వ్యవసాయంలో నూతన ఆవిష్కరణల కోసం కృషి చేసిన శాస్త్రవేత్తలు, పరిశోధకులకు మంత్రుల చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది.

## 48 పరిశ్రమల యూనిట్లకు 3.91 కోట్ల రాయితీ మంజూరు



## చిన్న పరిశ్రమల అభివృద్ధికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

### జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి, డిసెంబర్ 18, రిపబ్లిక్ న్యూస్ ::

జిల్లాలో ఉపాధి అవకాశాలు కల్పించే నూతన పరిశ్రమల స్థాపన కోసం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. జిల్లా పరిశ్రమల మేనేజర్ జవహర్ బాబు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు సృష్టించే పారిశ్రామిక రంగ అభివృద్ధికి సంబంధిత అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి నూతన పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లా ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించాలన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో 48 పరిశ్రమల యూనిట్లకు 3.91 కోట్ల రూపాయల సబ్సిడీ మొత్తాన్ని మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరిశ్రమలు స్థాపించే ఎంటర్ప్రీనర్స్ కు సంబంధించి పెండింగులో వున్న 14 యూనిట్లను పరిశీలించి మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్, స్టాండ్ అప్ ఇండియా కింద నిర్దేశించిన 66 యూనిట్ల లక్ష్యాన్ని అధిగమించి 82 యూనిట్లకు 2.94 కోట్ల రూపాయల మార్జిన్ మనీ కింద మంజూరు అయిందని కలెక్టర్ తెలిపారు. ఎమ్ఎస్ఎమ్ఈ యూనిట్ల స్థాపన కొరకు స్వీకరించిన దరఖాస్తులను నిర్దేశిత గడువు లోపు పరిష్కరించే విధంగా బ్యాంక్ అధికారులకి ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద ఇప్పటివరకు 6576 యూనిట్లు మంజూరు చేసి ప్రభుత్వానికి పంపామన్నారు. ఈ సమావేశంలో 932 యూనిట్లు అనుమతిస్తూ ప్రభుత్వానికి పంపేందుకు నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పురోగతిలో ఉన్న భారీ పరిశ్రమలకు సంబంధించిన మౌలిక సౌకర్యాలను త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏపీఐఐసీ పారిశ్రామిక వాడలకు సంబంధించి మౌలిక వసతుల ఏర్పాటుకు సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశ్రామిక అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

